ఇండేన్ గ్యాస్ పంపిణీ కొద్దిమంది చేతుల్లో వున్నదని ఆరోపణను అయన ఖండించారు. అయితే కొన్ని ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో కుటుంబాలకు వున్న డీలర్లు వున్నారని, అట్టి ప్రాంతాలలో కొత్త డీలర్లను నియమించవలసిందిగా ఆయన తెలియజేశారు.

జాతీయ అకాడమీలపై అదుపుకు బిల్లు

జాతీయ అకాడమీలకు అనగా ఆదేశాలు జారీచేసే అధికారాన్ని కలిగించేటి బిల్లును పార్లమెంటులో త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు లోకసభలో చెప్పారు. పోటీ కమిటీ సిఫారసులను అకాడమీల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని. అయితే వాటికి అధికారాలు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదని మంత్రి చెప్పారు.

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

భారత స్వాతంత్ర్య సమర చరిత్రను పాఠశాలలు, కళాశాలల పాఠ్యాంశాలలో విడిగా చేర్చాలని భారత జాతీయ విద్యార్థి సంఘం కోరింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో విద్యా శాఖ ఉప మంత్రి శ్రీ డి.ఎం. యాదవ్ నేడు లోకసభలో చెప్పారు.

కోర్టులలో 74399 అపరిష్కృత కేసులు

దేశంలోని 17 హైకోర్టులలో 1973 డిసెంబరు 31 నాటికి 74394 సివిల్, క్రిమినల్ కేసులు అపరిష్కృతంగా వున్నాయని న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు రాజ్యసభలో చెప్పారు. అలహాబాద్ హైకోర్టుయందు అత్యధిక సంఖ్యలో 25304 కేసులున్నాయి.

పాక్ మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ

క్వెట్టా, ఆగస్టు 5— పాకిస్తాన్ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని పంజాబ్‌లోని పాకిస్తాన్ ప్రధాని జుల్ఫీ, ఎ. భుట్టో నిన్న వత్రకా గోష్ఠిలో వెల్లడించారు.

జాతీయ అసెంబ్లీ అహమ్మదియ తెగ వారిని గురించి నిర్ణయించిన తరువాత మంత్రివర్గంలో మార్పులు సంభవమని అంటున్నారు.

సంగ్రహ వార్తలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5— 1973-74 ఆర్థిక రంగంలో సుమారు పెట్రోలియ పరిశ్రమలో 6 25 కోట్ల రూపాయలలాభాన్ని సంపాదించింది. ఈ కర్మాగారాన్ని 1960లో ప్రారంభించారు.

బంగారం, వెండి ధరలు

బొంబాయి, ఆగస్టు 5— బొంబాయి మార్కెట్టులో బంగారం, వెండి ధరలు నిన్న కొద్దిగా పెరిగాయి. స్టాండర్డ్ బంగారం నిన్న 548 రూపాయలకు విక్రయింపబడగా నేడు 1122 రూపాయలు వుంది.

బందిపోటు దొంగ అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 5 — ఉత్తరప్రదేశ్‌కు చెందిన బందిపోటు దొంగ పేరును నిన్న ఢిల్లీ పోలీసులు సింగపూర్ వద్ద అరెస్టు చేశారు.

మీరట్, బులంద్‌షహర్ జిల్లాలో బందిపోటు ముఠాలకు నేరు నాయకుడు. 12 హత్యలతోను, 9 బందిపోటు దొంగతనాలతోను సంబంధం వుంది.

కలకత్తా విశ్వవిద్యాలయం తరగతుల రద్దు

కలకత్తా, ఆగస్టు 5— కాంగ్రెసుకు చెందిన ఛాత్ర పరిషత్‌లో రెండు వర్గాల మధ్య తగాదాలతో ఉద్రిక్తత పెరగడంవల్ల కలకత్తా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ భవనంలో తరగతులను వచ్చే సోమవారం వరకు రద్దుచేశారు.

హరిజనులకు, సవర్ణ హిందువులకు తగాదా

అహమ్మదాబాద్, ఆగస్టు 5—ఇక్కడికి సమీపంలోని తిలాడ్ గ్రామంలో హరిజనులకు, సవర్ణ హిందువులకు సంఘర్షణ జరిగింది. పోలీసులు వచ్చి పరిస్థితి అదుపులోకి తెచ్చారు.

అమెరికన్ కంపెనీ ఉపాధ్యక్షునికి బెయిల్

న్యూఢిల్లీ, ఆగస్టు 5 — అవినీతి ఆరోపణపై అరెస్టు చేసిన విస్కింగ్ జాన్ (లేడింగ్ కార్పొరేషన్ (ఆసియా) లిమిటెడ్‌కు చెందిన ఉపాధ్యక్షుడు జాన్ (బాబాటను బెయిల్ మంజూరు చేశారు.

మేజర్ జనరల్ ఎస్. ఎస్. మైత్రాకు స్వీడిష్ బహుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 5—ఇండియన్ రెడ్ క్రాస్‌కు చెందిన మేజర్ జనరల్ ఎస్ ఎస్. మైత్రాకు స్వీడన్ రాజు, స్వీడిష్ రెడ్‌క్రాస్ గౌరవ పోషకుడు పెండి పతకం బహూకరించారు. ప్రతిష్ఠాత్మకమైన పేరుకు ఈ పతకం ఇస్తారు.

ఈజిప్టు, లిబియాలమధ్య ప్రయాణీకులపై ఆంక్షలు

కయిరో, ఆగస్టు 5— ఈజిప్టు, లిబియాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నట్టు దృష్ట్యా ఈజిప్టు పౌరులు లిబియాలోకి వెళ్లడానికి ఆంక్షలను విధించారు.

ఉత్తర వియత్నాం నిరసన

హనోయి, ఆగస్టు 5— వియత్నాం అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌లోని ఇండోనేషియా, ఇరాన్‌ల ప్రతినిధులు ఏకపక్షంగా దర్యాప్తు జరపడంపై ఉత్తర వియత్నాం నిరసన తెలిపింది.

టాయ్ గ్రామంలో దర్యాప్తు జరపడంపై ఈ నిరసన తెలిపారు.

రష్యన్ భాషలోకి ఇంగ్లీషు పదాలు

మాస్కో, ఆగస్టు 5— రష్యన్ భాషలోకి ఇటీవల పెక్కు ఇంగ్లీషు పదాలు వచ్చాయి.

ఇటీవల "ఇంపీచ్‌మెంట్" పదం వచ్చింది. ప్రెసిడెంట్ నిక్సన్ అభిశంసనపై ఈ పదం వాడారు. ప్రావ్దా, టాస్ వార్తా సంస్థలు ఈ పదాన్ని వాడాయి.

హిరోషిమాలో అణ్వస్త్ర దాడిలో క్షతగాత్రులు

టోక్యో, ఆగస్టు 5— హిరోషిమాలో అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలో అణుబాంబును ప్రయోగించినప్పుడు క్షతగాత్రులయి ఆసుపత్రిలో వుండుచున్నవారిలో 38 మంది ఈ సంవత్సరం తొలి అర్ధభాగంలో మరణించారు.

క్షతగాత్రులలో 25 శాతం కాన్సర్ వ్యాధి పీడితులు.

మరికొన్ని విదేశాలకు విమాన సర్వీసు

ఎయిర్ ఇండియా సంకల్పం

బొంబాయి, ఆగస్టు 5— సిస్ ఎదనిని ఆమోదించిన 22 మంది పైలెట్లతో మరి కొన్ని అంతర్జాతీయ విమాన సర్వీసులను నిర్వహించాలని ఎయిర్ ఇండియా సంకల్పించింది.

కొత్తగా విమాన సర్వీసులు టైమింగ్సును హస్తగతం చేసుకుంటారు.

ఇటీవల ఉపయోగం లండన్‌కు బోయింగ్ 747 విమానం వస్తారు. రేపు ఉపయోగం కూడా మరొక బోయింగ్ సర్వీసు లండన్‌కు వుంటుంది.

ఇండియా, పాకిస్తాన్‌ల సంప్రతింపులు

భుట్టోపై ఖరీపై సింగపూర్‌లో శ్రీ స్వరణ్‌సింగ్ వివరణ

సింగపూర్, ఆగస్టు 5— పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఇండియాతో సంప్రతింపులు జరిగి ఒప్పందానికి సిద్ధంగావున్నట్లు పాకిస్తాన్ నుంచి కాగా వచ్చిన వార్తలు మాట్లాడుతున్నారు. దాని గురించి విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో శాంతి స్థాపనకు దోహదపడుతుందని ఆయన నిన్న వ్యాఖ్యానించారు. శ్రీ స్వరణ్‌సింగ్ ఏడు గంటలకు మూడు కొలంబోకు ఎగురుతారు.

సంఘ సేవకు మగసేసే అవార్డు

మనిలా, ఆగస్టు 5— సామాజిక సేవా కార్యక్రమాలకుగాను 1974వ సంవత్సరానికి ఆసియా ప్రాంతానికి చెందిన 81 సంవత్సరాల ఆసియా మహిళ కుమారి పునాయి ఇకోకాకు ఇవ్వబడింది.

యుద్ధానికి ముందు, జపాన్ సామ్రాజ్యం కొనసాగుతుండగా ఆమె కొనసాగించిన సేవా కార్యక్రమాలకు ఈ పురస్కారం ఇవ్వబడింది.

వ్యవసాయ సంబంధమైన పరిశ్రమల స్థాపన

నిరుద్యోగ నివారణకు రాష్ట్రపతి సూచన

మౌంసారీ (రాజస్థాన్), ఆగస్టు 5— నిరుద్యోగ నివారణకు, నిరుద్యోగం పెరగకుండా నివారించడానికి వ్యవసాయానికి అనుబంధంగా గ్రామ పరిశ్రమలను స్థాపించేందుకు ఏర్పాటుచేయాల్సిన అవసరం గురించి రాష్ట్రపతి వి వి గిరి పొక్కి చెప్పారు.

దేశంలో వ్రధానమైన గ్రామీణ ప్రాంతాలలో కార్యక్రమాలు మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేయకుండా వినూత్న అభివృద్ధి, అభివృద్ధి మాత్రంగా సంక్షేమాన్ని ఎవరూ ప్రోత్సాహించలేరని ఆయన అన్నారు. వెనుకబడిన ప్రాంతమైన నాగౌర్ జిల్లాలో మౌంసారీ వద్ద "జి. డి. పోద్దార్ ఇనిస్టిట్యూట్ ఫర్ రూరల్ స్టడీస్" ప్రారంభించిన సందర్భంగా రాష్ట్రపతి ఈ మేరకు వ్యాఖ్యానించారు.

ఉదయపూర్, జోధ్‌పూర్ రాజస్థాన్ విద్యాపీఠాలు అంతర్యాయి శ్రీ ఇంద్ర యువకులకు వ్యవసాయ విద్యలో శిక్షణ ఇవ్వడానికి ఈ సంస్థను ప్రారంభించాలని ఏర్పాటు చేశారు. ఈ సంస్థలో ప్రాంతంలో హైస్కూలు విద్యార్థులకు, విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు ఆరు నెలలనుంచి సంవత్సరం వరకు, వ్యవసాయం, కమ్మరం, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వృత్తులలో శిక్షణ ఇవ్వడానికి పథకాలు తయారుచేశారు. వచ్చే జనవరినాటికి ఈ శిక్షణ ప్రారంభిస్తారని భావిస్తున్నారు.

ఈ రకమైన సంస్థలు యువకులకు తగిన శిక్షణ గరపడమేగాక, నూతన పారిశ్రామిక వ్యవస్థ నిర్మాణంలో ప్రోత్సాహం కల్పించడంలో ప్రముఖ పాత్ర వహించాలన్న విశ్వాసాన్ని శ్రీ గిరి వ్యక్తంచేశారు.

అమెరికా సమాజంగా మార్పాలంటే, పెద్దతరాలే ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రాంతాలలో వైజ్ఞానిక సాంకేతిక జ్ఞాన సంపాదన వ్యవసాయం ద్వారానే సాధ్యమని రాష్ట్రపతి గుర్తుచేశారు.

సమాజ శ్రేయస్సుకోసం అగ్రవర్ణ హిందూ ప్రజలు ప్రవర్తించకపోతే పురోగతి సాధ్యంకాదని, వ్యవసాయ కిపై ఆధారపడాలన్నదానిని అభివృద్ధి చేయడం ద్వారానే వ్యవసాయ సమృద్ధి సాధనకు మనంకేవే ప్రయత్నాలు జరుపుతాం కాలవని శ్రీ గిరి పేర్కొన్నారు.

తరువాత ఇక్కడికి 16 కి మీటర్ల దూరంలోవున్న దొంబడ్ పూర్ వద్ద హరిజన కాలనీని ఆ తరువాత కులం, మతం, ప్రాతిపదికపై మానవకల్పిత భేదాలను అంతం చేయాలని శ్రీ గిరి కోరారు. మానవునికి మానవునికి మధ్య విభజన చూపించేవారిని క్షమించి ప్రకారం తగిన విధంగా శిక్షించాలన్నారు

రిజర్వు బ్యాంకి ఆంక్షలవల్ల అప్పులు తగ్గుదల

బొంబాయి, ఆగస్టు 5— పరిపతిపై రిజర్వు బ్యాంకి జారీచేసిన ఆంక్షల వలన బ్యాంకింగ్ రంగంలో అప్పులే కలిగిస్తున్నది.

జూలై 26 వ తేదీతో అంతమైన వారానికి సంబంధించి రిజర్వు బ్యాంకు విడుదలచేసిన సమాచారాన్ని బట్టి ఇది తెలుస్తున్నది.

రిజర్వు బ్యాంకి విధులపై అధారపడిన బ్యాంకులు తగ్గించుకున్నాయి. ఆ ఒక్క వారంలో షెడ్యూల్డ్ బ్యాంకి రేటు పెంచడంవల్ల 106 కోట్ల రూపాయల వరకు తగ్గించుకున్నాయి.

రిజర్వు బ్యాంకినుంచి షెడ్యూల్డు బ్యాంకులు తీసుకున్న అప్పులు 96 కోట్ల రూపాయలు తగ్గిపోయాయి.

మొత్తం బ్యాంకి అప్పు 18 కోట్ల రూపాయలు తగ్గింది. ఆహార పేకరణ విధియందలి 34 కోట్ల రూపాయలు తగ్గినప్పటికీ, ఆ వారంలో ఇతర రంగాలకు మొత్తం అప్పు 16 కోట్ల రూపాయల వరకు పెరిగింది.

బ్యాంకింగ్ రంగంలో డిపాజిట్ల పెరుగుదల కొనసాగుతూనే వుంది. ప్రస్తుత తరుణంలో మొదటి మూడు నెలలో డిపాజిట్లు 577 కోట్ల రూపాయలు పెరిగాయి. (అంటే 26 నుంచి జూలై 26 వరకు) గత సంవత్సరం ఇదేకాలంలో 530 కోట్ల రూపాయలు పెరిగింది. ఒక్క జూలై నెలలోనే డిపాజిట్లు 281 కోట్ల రూపాయలు పెరిగాయి.

రిజర్వు బ్యాంకిలోని వాణిజ్య బ్యాంకుల నగదు నిల్వలు కూడా 10 కోట్ల రూపాయలు పెరిగాయి

శ్రీ జయప్రకాశ్ ఉద్యమం

న్యూఢిల్లీ, ఆగస్టు 5— ఇరవై ఏళ్ల హిందూ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్లు, రీడర్లు, లెక్చరర్లలోనూ 40 మంది అధ్యాపకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యాసంస్థలను ఉద్యమం నుంచి మినహాయించాలని, ఉద్యమ కార్యకర్తల రిజిస్టరింగ్ కేంద్రంగా వాటిని మార్చవలసిందని అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు.

వారు తమ ప్రకటన ప్రతిని ప్రధాన మంత్రికి కూడా పంపారు.

వ్యర్థ అశాంతి యాత్రతో ప్రారంభించిన అహింసా ఉద్యమాన్ని అంతిపెట్టకోవాలని, బీహార్ విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యా కార్యకలాపాలకు స్వస్తి పలికి ప్రజాదరణ వల్ల వారు తమ ప్రకటనలో అందోళన వ్యక్తంచేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

నెం. 8/74 75

ఇవ తెలియపరచడమేమనగా పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు డి. ఎం. ఎస్. నెం 1077 పి. డబ్ల్యు. డి. తేది 10-7-87 ప్రకారం కొత్త రిజిస్టరు క్రింద రిజిస్టరు అయిన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల మంది మరియు ప్రసిద్ధి చెందిన సంస్థల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్, లాలాపేట్ లాలాగూడా పోస్టు, హైదరాబాద్-40 వారిచే తీసుకోబడును.

క్రమ సంఖ్య	పనియొక్క పేరు	కంట్రాక్టు మొత్తపు విలువ రూపాయలలో	డిపాజిట్ మొత్తం రూపాయలలో	కంట్రాక్టు రకం	కంట్రాక్టు తరగతి	కాంట్రాక్టు పూర్తి చేయవలసిన కాలపరిమితి	కాంట్రాక్టు పూర్తి చేయవలసిన తేదీ	టెండర్ల దాఖలు చివరి తేదీ	టెండర్ల తెరవడం	టెండర్ల చెల్లుబాటు కాలపరిమితి
1	కోఠీ పశువైద్యశాలలోని కొత్త డిస్పెన్సరీ హాస్పిటల్ బిల్డింగ్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఇనరేటర్ బిల్డింగ్, ఎక్స్ కాంపౌండ్ వాల్ నిర్మించుట మరియు బోర్డ్ వైర్ వెయ్యింగు చేయుట	రు. 3.85 లక్షలు	రు. 9125/-	L. S	క్లాసు III & అంతకు	6 నెలలు	30-00	31-8-74 తేది సా॥ గం. 3.00 వరకు	31-8-74 తేది సా॥ గం. 3-30 తేదికి	

2. టెండరు డాక్యుమెంట్లు నిర్ణయించిన రోజు నిర్ణీత సమయం లోపల రిజిస్టరు అయిన రిజిస్టర్డ్ సర్టిఫికెట్ యొక్క కాపీతోనే దరఖాస్తు యీ దిగువ సంతకముదారుని కార్యాలయమునకు 24-8-74 తేదీనాటికి లేదా అంతకుముందు చేరాలి. రిజిస్టర్డ్ సర్టిఫికెట్ దాఖలు చేయకున్నచో టెండరు డాక్యుమెంట్లు నిర్లక్ష్యం చేయబడును. టెండరు షెడ్యూల్సు దగువ సంతకముదారుని కార్యాలయమునందు 16-8-74 నుంచి 26-8-74 వరకు కార్యాలయము పనిచేయు పనివేళలలో అభ్యర్థనమునకు లభించును. టెండరు షెడ్యూల్సు 20-8-74 తేదివరకు పోస్టులో పంపబడును. అందుకుగాను ప్రతి సెట్టుకు పోస్టేజి ఖర్చుల నిమిత్తం రు. 3/- చొప్పున చెల్లించారని పోస్టుద్వారా పంపబడు షెడ్యూలు చెరవలో అదే అభ్యర్థనమునకు యీ డిపార్టుమెంటు ఎట్టి బాధ్యత వహించదు.

3. పనికి సంబంధించిన టెండరు షెడ్యూల్, నిబంధనలు, స్పెసిఫికేషన్లు ఇంజనీర్ ఇన్ చీఫ్ డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు హైదరాబాద్-500040 వారి పేరు "U Remittance, P W D 1-1 Other remittances etc", హెడ్ ఆఫ్ అకౌంట్సు డిపాజిట్ చేసి అందుకునుటకు పొందిన రసీదులో తలమాను టెండరు షెడ్యూల్సు కొనుక్కొనుటకు చెల్లించిన మొత్తం తప్పనిసరిగా జతపరచవలెను. టెండరు షెడ్యూల్సు అరిదు ఎటి ఎస్టిమేటులో మాత్రమే ఇవ్వబడును.

4. పని తెలియజేయబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ దిగువ పేర్కొనిన హెడ్ ఆఫ్ అకౌంట్సుకు ట్రెజరీలోగాని లేదా బ్యాంకులోగాని డిపాజిట్ చేసి రసీదులో తలమాను టెండరుతోపాటు జతపరచి పంపాలి. సరియు లేక చెక్కు అంగీకరింపబడవు.

Major Head "To Deposits and advances, Part II advance not bearing interest other deposits on account of departmental and judicial deposits Civil deposits Revenue deposits. Earnest Money deposits of contractor in favour of Executive Engineer, Dairy Development Department, Hyderabad-500040 for the work as above".

5. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటువారు రిజర్వు చేసుకొనియున్నారు.

6. డిపార్టుమెంటుచే నిర్ణయించిన నిర్ణీత పారమాలలోవున్న టెండరు మాత్రమే దాఖలుచేయాలి. మరియు టెండరు పీలువేసిన కవరులో పెట్టి కవరుపై "టెండరు" అని వ్రాయాలి.

7. టెండర్లు తీసుకొను తేదీ ఒకవేళ అధికారుల సెలవు దినము అయితే, టెండర్లు అ రోజు మ॥ గం. 3.00 వరకు తీసుకోబడి తిరిగి మ॥ గం. 3.30 లకు తెరవబడును.

హైదరాబాద్
27-7-74

కె. రామకృష్ణారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

రాష్ట్రపతి ఎన్నిక నిర్వహణ వివాదం

ఢిల్లీ హైకోర్టుచే సంజాయిషీ నోటీసుల జారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 5— రాష్ట్రపతి ఎన్నిక నిర్వహణ వివాదం సందర్భంలో ఇండియా ప్రభుత్వానికి, చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌కు, రిటర్నింగ్ అధికారికు నోటీసులు సంధించవలసిందిగా ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది

ఆగస్టు 17వ తేదీన జరగనున్న రాష్ట్రపతి ఎన్నికల బాధ్యతను నిలిపివేయడానికి ఎందుకు విచారణకు తీసికొనరాదో సంజాయిషీ తెలపవలసిందిగా ఈ నోటీసులో కోరారు హైకోర్టు న్యాయమూర్తి.

కోయంబత్తూరు

కోయంబత్తూరు, ఆగస్టు 5— కోయంబత్తూరు పట్టణంలోని, పీలమేడు మునిసిపాలిటీ ప్రాంతంలోని మొత్తం ఆరు రాత్రి నుంచి పదిహేనురోజులపాటు పోలీసుశాఖ వారు 30 సెక్షన్ కింద ఉత్తరువులు జారీ చేశారు.

ఖమ్మంజిల్లాలో తీవ్ర దుర్భిక్షం

సహాయ కార్యక్రమాలకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 5— జిల్లా, పాడు తాలూకా అంతటా దుర్భిక్ష పరిస్థితులు వెలకొన్నాయని ఈ సంవత్సరం ఇంత వరకు వర్షం పడలేదని సమితి అధ్యక్షుడు శ్రీ అక్కిరాజు సీతారామయ్య ముఖ్యమంత్రికి తెలియజేశారు.

సమితిప్రాంతంలో ఐదు లంబాడీలలో మాత్రం వాగులు పారగా, అన్నిటా ఎండిపోతున్నాయని ఆయన ముఖ్యమంత్రికి వివరించారు. తాలూకాలో పిల్లలకు చెరువు, తుమ్మల చెరువు, ఇంకా ఇతర చెరువులు వేటిలోను నీరు లేదని, అందువల్ల వేసవి ఎకరాలలో వాగులు పడలేదని ఆయన తెలియజేశారు.

తాలూకాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించి, సహాయ కార్యక్రమాలు చేపట్టాలని, నీటి దుకాణాలు ప్రారంభించి కిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కొత్త పీపంటి బుణాల వసూలు నిలిపివేయాలనికూడా ఆయన అభ్యర్థించారు.

ఎం. ఎల్. సి. విజ్ఞప్తి

బూదుంపాడు తాలూకాలో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితుల కారణంగా, కిత్యావసర వస్తువుల సరఫరాను సహకార సంఘాల ద్వారా చేపట్టాలని శాసనమండలి సభ్యుడు శ్రీ టి. వెంకటస్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గిరిజన కార్పొరేషన్ ద్వారా పరికులు సరఫరా చేయగలిగితే, కొత్తగూడెం, భద్రాచలం, పట్టణాలలో మూవర్ బజారులు ఏర్పాటుచేయాలని ఆయన ముఖ్యమంత్రికి సూచించారు.

చెకూరి కాశయ్య విజ్ఞప్తి

ఖమ్మం జిల్లాలో పెద్ద పీటలాయిదల ప్రాజెక్టులపై వెంటనే పనులు, కాలువల మరమ్మతులు చేపట్టాలి, కాలువల పూడికతీతలు ఇంతవరకు పూర్తిలేక పీట నీరు లేదని, అందువల్ల వాటి పరిస్థితి అగమ్యగోచరమని శ్రీ చేకూరి కాశయ్య తెలియజేశారు.

అనావృష్టివల్ల పాడుపట్టు ఎండిపోయాయి. పేరు పడ్డ మున్నగు మెట్ట పంటలు దిగ్భ్రాంతిచెందాయి. జిల్లాలో మొత్తం రెండు లక్షల మాగాణి, వాటా పడిపోవడం మిగిలి దీనికంటే దుర్భిక్షంగా వున్నదని. రైతులు తీవ్ర నిరాశకు లోనై పోయారని శ్రీ కాశయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించి, ప్రతి పంచాయతీకి ఒక చౌకధరల దుకాణాన్ని ఏర్పాటు చేసి, కిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని, నిరాశ కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని, కి 145 పైన ఉన్న విద్యుత్ ఇవ్వాలని అయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

మ గూరు ప్రాంతం రైతుల విజ్ఞప్తి

మడగూడు ప్రాంతం రైతులు ముఖ్యమంత్రికి సమిష్టిగా టెలిగ్రామ్ పంపుతూ రేగులగండి చెరువుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ చెరువు నిండుటకు 15 సంవత్సరాలుగా ఎట్టి మరమ్మతులు జరగలేదని వారు పేర్కొన్నారు.

ఈ చెరువు మరమ్మతు చేపట్టినట్లయితే, ఎనిమిదివేల ఎకరాలకు నీరు అందుతుందని కూడా. సీడగూడెం, కూసవరం మంగూరు గ్రామాలలో తదితర ప్రాంతాల చెరువులకు నీరు అందదని, ఇందువల్ల అదనంగా 800 ఎకరాలు సాగులోకి రాగలవని వారు పేర్కొన్నారు.

వరంగల్ రేంజి పోలీసు టీమ్‌కు ఛాంపియన్ షిప్

ఇటీవల హైదరాబాదులో జరిగిన 16వ రాష్ట్ర పోలీసు డ్యూటిమీట్‌లో వరంగల్ రేంజిపోలీసు టీమ్ ఎదిరోధనలో ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్నట్లు డి. ఐ. జి. శ్రీ టి. పొన్నయ్య చెప్పారు. పోలీసు విభాగానికి అయన ప్రశంసించారు. ఈ టీమ్‌కు ఖమ్మం ఎస్.పి. అయిన పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎ. వెంకటరావు కొత్తగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. మదనరాజు శిక్షణ యిచ్చినట్లు అయన తెలియజేశారు.

టీచర్లకు సరఫరాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడిపల్లి, ఆగస్టు 5— ఖమ్మం సమితి ఉపాధ్యాయుల సంఘం కొత్తగూడెం సమావేశం మొన్న శ్రీ ఏ. పుల్లిబాబురావు అధ్యక్షతన జరిగింది.

వర్షాభావం వలన గ్రామీణ ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొనివున్నాయని గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితి మెరుగుగా లేదని, వారికి ఆహార ధాన్యాలు దొరకక ఆందోళన చెందుతున్నారని, అందువలన ప్రభుత్వం వారు కంట్రోలు రేటుకు బియ్యం, ఇతర నిత్యవసరాల వస్తువులను ఎప్పటికప్పుడు అందేటట్లు త్వరితంగా ఏర్పాట్లు చేయవలసిని అభ్యర్థిస్తూ వారు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథికి జ్ఞాపకం పంపారు.

ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా జిల్లా కార్యదర్శి శ్రీ రామిపేని హనుమంతరావు స్వాగతపరిచారు. అధ్యక్షులుగా శ్రీ డి. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఆర్. పురుషోత్తమరావు, కార్యదర్శిగా శ్రీ వి. లక్ష్మయ్య, సహాయ కార్యదర్శులుగా శ్రీ ఎస్. కళ్యాణం, శ్రీ గురివయ్య ఎన్నికయారు.

"మురికి, వ్యాధుల నిర్మూలన యువజనోద్యమం"లో భాగంగా కర్నూలు మెడికల్ కాలేజీ విద్యార్థులు సల్కాపురం గ్రామంలో గ్రామీణులకు టీకాలు వేస్తున్నప్పటి ఫొటో

శ్రీకాకుళంజిల్లాలో తీవ్ర అనావృష్టి: మెట్టపైర్లకు నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఆగస్టు 5— శ్రీకాకుళం జిల్లాలో గత కొన్నిరోజులుగా వర్షం పడకపోవడంవల్ల జిల్లా నలుమూలలా ప్రారంభదశలోవున్నవి. జిల్లా వాటికి వాటిలో ముమ్మరంగా పాగు పనులు.

అయితే ఈ జిల్లా తడిగా తడిగా తీవ్ర అనావృష్టి పరిస్థితులవల్ల ఈ కార్యక్రమానికి తీవ్రవిఘాతం కలిగింది.

ఎప్రిల్, మే నెలలలో చెప్పుకోదగ్గ వర్షాలు పడ్డాయి. జూన్‌లో కూడ మెరుగైన వర్షాలు కురిశాయి. అయితే జూలైలో పూర్తి పొడిగాలాలు వీచడం జరిగింది. ఈ కారణంగా చీపురుపల్లి, పర్లాకిమిడి, పాలకొండ, పోలాకి, ఇచ్ఛాపురం తాలూకాలలో విత్తనాలు చల్లడం జరగలేదు. ఇవి ప్రధానంగా మెట్టప్రాంతాలు. ఇక్కడి మామూలుగా సాగులోవి 605681 ఎకరాలకు గాను, 400 206 ఎకరాలలో మాత్రమే విత్తనాలు చల్లడం జరగడమైంది. మెట్ట పంటలలో వేరుశనగ మాత్రమే పూర్తిగావేయబడింది.

అయితే కరవు తీవ్రంవల్ల విపరీతంగా చీడ పట్టి గుర్రై, మాడిపోతున్నది.

జూలైలో పడిన వర్షాలతో రైతులు దాదాపోగు. అయితే జూలైలో ఏర్పడ్డ అనావృష్టివల్ల అధిక భాగం రాయి పట్టి ఎండిపోయాయి. ఇచ్ఛాపురం, పోలాకి, పాలకొండ, చీపురుపల్లి, పర్లాకిమిడి తాలూకాల ప్రాంతాలలో ఇది ఎక్కువగా జరిగింది. జూలై నెలాఖరుకు తుదిగణాంకంలో వాస్తవంగా 1 21,124 ఎకరాలలో నాట్లువేసారు. అయితే ఈ సంవత్సరం కేవలం 7050 ఎకరాలలో మాత్రం నాట్లు పడ్డాయి.

ఇరిగేషన్ కరవులు వేటలేకపోవడం వలన లేదు. కొన్ని ప్రాంతాలలో సంపదటికి కూడా కటకటగావున్నది.

మాజీ శాసనసభ్యుని వివరణ

శ్రీకాకుళం, ఆగస్టు 5— ఈ వర్షపు తగ్గుదల శ్రీకాకుళం జిల్లా అంతటా అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయి. కడచిన ఆరు సంవత్సరాలకన్నా ఈ ఏడాది పరిస్థితి దుర్భరంగా వున్నది కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవలసి ఉన్నది. మిగతాచోట్ల వారు మళ్ళు ఎండిపోయాయి.

కూలీలకు చౌక డిపోలద్వారా కిత్యావసర వస్తువులు దొరకడంలేదు. హిరాకుద్రపురం, పోలాకి, పాలకొండ, కోటబొమ్మాళి సమితి ప్రాంతాలలో పరిస్థితి మరి దారుణంగా వున్నది.

ఈ పరిస్థితి దృష్ట్యా, వెంటనే ధర్నా, వారణకు ఎత్తకాలు చేపట్టాలని, పంటదారులకు విత్తనాన్ని ప్రారంభించాలని జిల్లాలో పరిస్థితి స్వయంగా పరిశీలించేందుకు ఉన్నతాధికారి సంవత్సరాన్ని సంపాదించి మాజీ శాసనసభ్యుడు శ్రీ కిడారి కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

మహుచి వ్యాధి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఆగస్టు 5— శ్రీకాకుళం జిల్లా ఎనిమిది సమితులలో 11 గ్రామాలలో మహుచి వ్యాధి కనిపించింది. ఇప్పటివరకు 31 కేసులు బయటపడ్డాయి. ఈ సంవత్సరం ఇప్పటికి ఈ వ్యాధికారణంగా ఐదుగురు మరణించారు.

బిహార్, ఒరిస్సాలనుంచి ఈ వ్యాధి ఇక్కడ వ్యాప్తి చెందినట్టు దీనిని అరికట్టేందుకు ఇతరరాష్ట్రాలనుంచి వచ్చే రైతులు, కూలీలు తనిఖీచేయవలసి జిల్లా ఆరోగ్యాధికారి డాక్టర్ ఎస్. గాస్ తెలిపారు.

జిల్లాలో వ్యాధి ఎక్కడెక్కడి పోకిందో తెలుసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. టీకాల కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నది.

కోదాడ కళాశాలకు కొత్త పాలకవర్గం ఎన్నిక

హుజూర్‌నగర్, ఆగస్టు 5— నల్గొండ జిల్లా కోదాడ శ్రీ ఆర్. ఆర్. కళాశాల పాలకవర్గానికి ఇటీవల ఈ కింది వారిని ఎన్నుకున్నారు:

వర్తకశ్రీ అక్కినేని వాసుదేవరావు అధ్యక్షులు, కంచర్ల వెంకటేశ్వరరావు, మణుకుల రోశమ్మ ఉపాధ్యక్షులు, వీరవల్లి లక్ష్మీనారాయణరావు, కార్యదర్శి కొత్తమాసు సోమయ్య, సహాయ కార్యదర్శి, తమ్మధర వెంకటేశ్వరరావు, కోశాధికారి.

కర్నూలు వైద్య విద్యార్థుల సేవా కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఆగస్టు 5— కర్నూలు వైద్య కళాశాల విద్యార్థులు ఏడు గ్రామాలలో చేపట్టిన సేవా కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన ఉత్సవంలో జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఆర్. వి. కె. విశ్వేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

దేశంలో 80 శాతంమంది విద్యార్థులు గ్రామాలలో నివసిస్తున్నారని, వీరి ప్రజలను వ్యాధులబారినుంచి వైద్య విద్యార్థులు కాపాడాలని అయన అన్నారు.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రామకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఇంతటితో ఆపక, ఈ గ్రామాలను వారు వారానికొక్కసారైనా సందర్శించి, వారి బాగోగులు చూడాలని కోరారు.

ఇతరులు సర్వోపాధ్యాయుడు డాక్టర్ పి. ఎ. మూర్తి తొలుత స్వాగతం పలికారు. మొత్తం ఏడు గ్రామాలలో 2200 కేసులు విద్యార్థులు చేపట్టినట్లు అయన తెలిపారు.

విద్యార్థుల అధ్యక్షుడు శ్రీ సూర్యకళాధరాయణ, ముకుందరెడ్డి, జ్యోతి, నారాయణ, శ్రీమతి పాపి ప్రసంగించారు. రవిప్రసాద వందన సమర్పణ చేశారు.

కిర్నూలు జిల్లా ప్రయిమరీ బ్యాంకుల పూనిక

కర్నూలు జిల్లా భూమితనఖా బ్యాంకు క్రింద వున్న వివిధ గ్రామీణ బ్యాంకులు ముఖ్యమంత్రిని కలుసుకుని, బ్యాంకు వ్యవహారాలపై పాంపు రూల్సు తీసివేయాలని కోరేందుకు నిర్ణయించుకున్నాయి.

ఎలక్షనిస్టరాయికి కర్నూలు జిల్లా బ్యాంకు అధ్యక్షులు శ్రీ పి. చిన్నారెడ్డి నాయకత్వం వహిస్తారు.

జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల కమిటీ భూమితనఖా బ్యాంకు నిధి లక్షిన రూపాయలు ఋణంగా ఇచ్చింది.

హెవీ ఎలక్ట్రికల్స్‌లో ఉద్యోగాలు

సంగారెడ్డి తాలూకా కమ్యూనిస్టుపార్టి మహాసభ విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 5— సంగారెడ్డి తాలూకా కమ్యూనిస్టుపార్టి తాలూకా మహాసభ గత వారంలో మొగతల్లా నందికండి వద్దనంలో జరిగింది.

పార్టి నాయకులు శ్రీ కె. ఎస్. హెచ్. ది పరిధిలో మాట్లాడుతూ పేదలకు సంబంధించిన సమస్యలు జరిపేటప్పుడు అన్నివిధాలా పరిష్కరించాలని కోరారు.

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. నారాయణరెడ్డి మాట్లాడుతూ హరిజనులకు స్థానిక భూస్వాములు, అధికారులు అమలుపరిచిన ఎత్తివేయాలని పిలుపునిచ్చారు.

బిరాన్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో ఉద్యోగాలలో చేర్చుకొనుటలో మొదటికల్లా ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ సభా ఎన్నో తీర్మానాలు మహాసభ ఆమోదించింది.

విద్యార్థులలో అశాంతి

సంఘాలు కారణం కాదని రాష్ట్ర కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాదు, ఆగస్టు 5— ఉస్మానియా విద్యార్థుల పరిస్థితి కారణం కాదని ముఖ్యమంత్రి ఇటీవల చేసిన ప్రకటన ఎల్లవిధాల వ్యతిరేకించేస్తూ అఖిల భారత విద్యార్థుల సమాఖ్య రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ మీడియా ఒక ప్రకటన చేశారు.

విద్యార్థులలో ప్రజలకున్న అశాంతికి కారణాలు విద్యార్థి సంఘాలు ఎంత మాత్రం కావని అయన అన్నారు.

ముధోలు తాలూకాకు మున్సిఫ్ కోరు

వరంగల్లు జిల్లా కలెక్టరుకు సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

ముధోలు, ఆగస్టు 5— ముధోలు ఎంపిక సమితిలోని మూడు సహకార సంఘాలు వ్యవసాయ పరికరాలను వరంగల్లు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. వాలాడ్ ఇటీవల సందర్శించారు వాటి ఏర్పాటువల్ల అయిన అవసరాన్ని పట్టి పట్టించి సభ్యులకు, పత్రికా కార్యదర్శికి తగిన సూచనలు ఇచ్చారు.

ఈ సమావేశంలో సభ్యులు కలెక్టరుకు కలుసుకుని ఎదురవుతున్న సమస్యలు చెయ్యాలని, నాణ్యమైన విత్తనాలు కావాలని కోరారు. ఈ సమస్యలను పరిశీలించి కలెక్టరు కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

అంతకుముందు కలెక్టరు జిల్లా అధికారులతోను ఎడూరుసాగారం, ముధోలు సమితుల అధ్యక్షులతోను ముధోలు తిరిగారు.

ముధోలు తాలూకాకు మున్సిఫ్ కోర్టును, పబ్లిక్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సమితి అధ్యక్షులు కోరారు.

ఐదుగురికి "కళాప్రపూర్ణ"

ఆంధ్ర యూనివర్శిటిచే ప్రదానం

విశాఖపట్నం, ఆగస్టు 5— వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వారికి మొన్న ఇక్కడి ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేటులు, డిగ్రీలు ప్రదానం జరిగింది.

కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. కారి, గ్రామీణ విద్యుదీకరణ పితామహుడు శ్రీ బుర్రా వెంకటప్పయ్య, సోవియట్ హెరాల్డ్ సంపాదకుడు శ్రీ ఎం. చలపతిరావు గౌరవ డాక్టరేట్ పొందిన వారిలో వున్నారు. వీరికి పాపాత్కంలో డాక్టరేట్ ఇచ్చారు. వైస్రాయ్ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ వి. డి. వాగీచౌదురికి గౌరవ డాక్టరేట్ యిచ్చారు.

తరాలక వద్దగల విద్యాలయము నిర్మించిన మంత్రి పి. రామారావు కృష్ణా, పంచ్యాల వెంకటేశ్వర్లు, పంచ్యాల వెంకటేశ్వర్లు, శ్రీ కె. వి. ఎస్. అప్పారావు, కవి శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, నాహిత్య వేత్త శ్రీ కొత్త సత్యనారాయణ చౌదరి, కవి శ్రీ ఎస్. టి. జ్ఞానానందకవి—వీరికి "కళాప్రపూర్ణ" గౌరవపట్టాలు యిచ్చారు.

శ్రీ ఎం. తులసీరావుకు అయిన సిలోన్‌లో డాక్టరేట్ యివ్వబడింది

మొత్తంమీద 9254 మందికి వివిధ పట్టభద్రులకు డిగ్రీలు యిచ్చారు. వీరిలో 556 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు.

స్నాతకోత్సవ భవనానికి "లీకేజి"

విశాఖపట్నం, ఆగస్టు 5— సుమారు 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ భవనంలో నిన్న వర్షపునీరు కారడంవల్ల ఉత్సవం జరపలేకపోయారు.

సమీపంలోనే వున్న చిన్న భవనంలోకి స్నాతకోత్సవాన్ని అకస్మాత్తుగా మార్చారు.

ఉత్సవానికి వచ్చిన వందలాది అహ్వానితులకు "క్షమించండి. వర్షం లేదు" అనే బోర్డు ఎదురుగా కనిపించింది.

ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. బుల్లయ్య ఇందుకు కారణాలు చెప్పుకుంటూ, "పాంకేతిక లోపం"వల్ల ఈ ఇబ్బంది ఏర్పడిందని పేర్కొన్నారు.

విశాఖ అభివృద్ధికి వెంటనే ఐదు కోట్లు

మంజూరుకు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

విశాఖపట్నం, ఆగస్టు 5— జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటున్న దృష్ట్యా, విశాఖపట్టణాన్ని వత్తరం అభివృద్ధి చేసేందుకు కేంద్రం వెంటనే ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని దూరవాణిద్వారా కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. కారికు పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. సూర్యారావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సూర్యారావు కేంద్ర మంత్రికి ఒక వినతిపత్రం సమర్పిస్తూ, పట్టణాభివృద్ధి కేంద్ర ప్రభుత్వానికి ఎలా 100 కోట్ల రూపాయల అదాయం అందిస్తున్నదని పేర్కొన్నారు

విశాఖ పట్టణం బృహత్తర పథకం అమలుకు అంతర్జాతీయ అభివృద్ధి నిధులను ఐదుకోట్లు సేకరించాలని కూడా అయన శ్రీ కారికి కోరారు.

మునిసిపల్ పరిహద్దులలోని కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై పన్నులు వసూలు చేయడానికి ఈ ఆస్తులన్నింటికి ఒకే విధమైన పన్నులు విధించేందుకు వీలుగా సత్వరమే శాసనాలు తీసుకోవాలని అయిన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

సహకార గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల సంఘం

హైదరాబాదు, ఆగస్టు 5— సహకార గృహనిర్మాణ సంస్థ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శిగా శ్రీ షేక్ మహబూబ్ కార్యదర్శిగా శ్రీ ఎ. ఎల్. రాములు ఎన్నికయ్యారు. ఈ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

వెల్లూరులో లారీ రవాణా సంస్థపై అధికారుల దాడి

38 బస్తాల బియ్యం స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వెల్లూరు, ఆగస్టు 5— ఇక్కడి ఒక ప్రముఖ లారీ రవాణా సంస్థద్వారా మద్రాసుకు బియ్యం దొంగ రవాణా జరుగుతున్న సమాచారం తెలిసి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. ఎస్. రంగయ్య, సివిల్ సప్లయిస్ (విజిలెన్స్ విభాగం) శ్రీ జనార్దనరెడ్డి తమ సిబ్బందితో అకస్మాత్తుగా దాడి చేశారు.

రవాణా నిమిత్తం వుంచిన ఐదు వందల నిషేధిత 38 బియ్యం బస్తాలను గిడ్డంగి నుంచి స్వాధీనం చేసుకున్నారు. బ్రోంచి మేనేజరు శ్రీ ఆర్. వి. సుబ్బారావును అరెస్టు చేశారు.

విద్యార్థుల సేవా కార్యక్రమం

ఇక్కడి దొడ్ల కొట్టయ్య ఫ్రీ కళాశాల విద్యార్థులు వరికర గ్రామంలో సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మొన్న దుకా గ్రామ హరిజనవాడలో బాలుర వృద్ధి కార్యక్రమం అనంతరం జరిగింది.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్యర్థులలో ఎకరం అమలుజరుగుతున్నది. గ్రామ సర్పంచ్ శ్రీ కె. నరసయ్య, గ్రామస్థులు విద్యార్థులను కొనియాడారు. ఈ వేడుకలు జరిగిన అత్యంతాలలో విద్యార్థులకు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఓంకార్ బహుమతులు పంపిణీ చేశారు. అతిథులకు శ్రీ కళ్యాణారి వెంకటయ్య, సి. సుబ్బరాయుడు స్వాగతం చెప్పారు.

తిరుపతి కొండలపై యోగశాస్త్ర పరిశోధన కేంద్రం

తిరుపతి, ఆగస్టు 5— యోగశాస్త్ర పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు తిరుపతి కొండలలో ఎత్తయిన ప్రదేశాన్ని ఎన్నికచేశారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. కె. షా, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మెట్కూరు, తిరుపతి దేవస్థానం చైర్మన్ శ్రీ అన్నారావు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రాజగోపాల రాజు తదితర అధికారులు ఇటీవల ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎన్నిక చేశారు.

వచ్చే వారంలో ఈ కేంద్రం కుంభస్థాపన ప్రభావతి శ్రీమతి గాంధి చేతులమీదుగా జరిగిస్తున్నట్లు శ్రీ షా తెలియజేశారు.

మార్కాపురంలో ప్రజా నాట్యమండలి స్థాపన

మార్కాపురం, ఆగస్టు 5— ఇటీవల పట్టణంలోని యువకులు, కళాభిమానులు సమావేశమై ప్రజా నాట్యమండలిని స్థాపించారు. శ్రీ కె. రామచెల్లారావు అధ్యక్షత వహించారు. అయనను సన్మానించారు. శ్రీ ఎం. ఏకాంతయ్యను కార్యదర్శిగా వ్యవహరించారు.

సర్వశ్రీ ఏ. మల్లికార్జునం, పెద్దగూరి రామసుబ్బారావు, అనంతరం వాగ్భూషణం తదితరులు ప్రసంగించారు

అధ్యక్షులుగా శ్రీ తన్నేటంటి రామచెల్లారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. వెంకటరావు, కార్యదర్శిగా, కోశాధికారిగా వీరాంజనేయులును ఎన్నుకున్నారు. కార్యదర్శి సహాయకులుగా శ్రీ కె. ప్రసాద్ వియు కులేరు.

శ్రీ నూకల మృతికి వరంగల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం సిబ్బంది సంతాపం

వరంగల్, ఆగస్టు 5— పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం సిబ్బంది ప్రిన్సిపాల్ శ్రీ సత్యనారాయణసింగ్ అధ్యక్షతన సమావేశమై శ్రీ నూకల రామచంద్రారెడ్డి మృతికి సంతాపం వ్యక్తంచేశారు. అయన మృతివల్ల రాష్ట్రం, ముఖ్యంగా వరంగల్ జిల్లా గొప్ప దేశభక్తుని, స్వార్థ రహితుడైన నాయకుని కోల్పోయిందని వారు సంతాపం వెలిబుచ్చారు.

సహకార గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల సంఘం

హైదరాబాదు, ఆగస్టు 5— సహకార గృహనిర్మాణ సంస్థ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శిగా శ్రీ షేక్ మహబూబ్ కార్యదర్శిగా శ్రీ ఎ. ఎల్. రాములు ఎన్నికయ్యారు. ఈ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

గంగరాజుమాడుగుల పంచాయతి సమితి కార్యాలయము

విశాఖ జిల్లా

టెండరు నోటీసు

ఈ దిగువ తెలియజేయబడిన మొక్కలు సరఫరా చేయబడుటకు ఏలువేసిన కింద పేర్కొన్న తేదీ 17—8—74 ది సాయంత్రము గం. 4.00 ల వరకు కొరబడుచున్నది. టెండరు తెరచి అదేరోజు సాయంత్రము గం. 5.00 లకు గంగరాజుమాడుగుల పంచాయతి సమితి ఆఫీసులో తెలుపబడును. టెండరు షెడ్యూలు వివరములు మరియు ఇతర వివరములకుగాను రు. 10—10 ల మనియార్డరుద్వారా పి. పి. గంగరాజుమాడుగుల పంచాయతి సమితి కార్యాలయము ఎ.చేయబడినచో పొందవచ్చును. పై టెండరు అమోదించుటకుగాని తిరస్కరించుటకుగాని సర్వహక్కులు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు వారికి గలదు.

నమూనా చేయవలసిన మొక్కల వివరములు	పరిమాణం	ధర	నమూనా చేయవలసిన కాలము
	రు.	రు.	టెండరు ఆమోదించిన
1. నూనిడి మొక్కలు	225/-	225/-	తారీకు దినములలో
2. మిరియం మొక్కలు	75/-	75/-	నమూనా చేయవలెను

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు,

జి. మాడుగుల.

తంతి-తపాల శాఖ

ఎ. పి. వారి పద్ద టెలిఫోన్ విడ్డగినకు ఎలక్ట్రికల్ ఆపరేటెడ్ (సిస్టర్) టైప్ హోల్డ్ ఎస్టాబ్లిషుచేయుట మరియు డస్ట్ ప్రూఫ్ చేయుట రకం పెండ్రు ఎగిక్యూటివ్ ఇంజినీర్, సి&టి. ఎలక్ట్రికల్ డివిజన్, మద్రాసు వారిచే 1—8—1974 తేదీవరకు కొటేషన్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 31 800/—. కేటాయించిన మరియు పెండ్రు వారములకు రు. 5.20 లు సరుగుగాని లేదా మినహాయింపు ద్వారాగాని పిల్లించి, ఎస్టిమేట్ మెంటు స్పెసిఫికేషన్ మరియు అమలులోవున్న ఇన్ స్ట్రక్షన్లు పిరి కాంట్రాక్టు క్లియరెన్సు పిరి ఫికేటు దాఖలుచేసి పై వారి కార్యాలయము నందు/ సంప్రదించు ఇంజినీర్, సి&టి ఎలక్ట్రికల్ డివిజన్. హైదరాబాద్ వారి కార్యాలయమునుండి 16.8.1974 తేదీనందు పొందవచ్చును. టెండరులను 7.8.1974 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును. davp 710 (355 /74

వర్గీకృత ప్రకటనలు

సవరణ

9-8-74న నవభారతి కాలేజి ప్రారంభనలో అతిథి జరుగు శ్రీ సి. పార్థసారథం, దయాపుకు బదులు "శ్రీ డి. పార్థసారథి" అని గమనించగలవలెను

అమ్మకము

L.P 1210 బంజారాలు 1971-72 మోడలు మంచి కండిషన్‌లో అమ్మకమునకు సిద్ధముగా వున్నది. బ్రోకరుతో పనిలేదు ఫోన్ 74460 లేక 77769 నిజయోగాలు

మెషినరీ

"హీరో" ఎక్స్‌పోర్టు క్వాలిటి (పంటింగ్ కటింగ్, వైర్ స్టిచింగ్, ఎర్రకేటింగ్ బాల్ ప్రెస్, ఫ్రూప్ ప్రెస్ కొనండి. వందల కొలది మిషన్లు రెడీగా అతిచయము వేలకొలది మెషీన్లు దక్షిణ భారతంలోనే చేయబడుచున్నవి 3 సంవత్సర గ్యారంటీ, స్వల్పమైన ధరలు 28/N/10. పోస్టాఫీసు స్ట్రీట్. మద్రాసు-1 లోని షో రూమ్ దర్శించండి మీకు సంతృప్తి చెందితే. హోల్ సేల్ & రిటేల్ ఎస్టాబ్లిషు చేయబడును

కేవలం నెలకు రూ. 10 ఎలా రూ. 414 అవుతాయో చూడండి...



అదే మరి స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ పథకం తమాషా!

మీరు నెలకు రూ. 10 చొప్పున 36 నెలలు ఆదా చేస్తే మీకు లభించేది రూ. 360 మాత్రమే. అయితే స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ పథకంలో అదే పొమ్ము రూ. 414 అవుతుంది!

ఈ పథకం మీరు వరుస తప్పకుండా ఆదా చేసేందుకు కోర్చుతుంది. అంతేగాక మీకు చక్రవడ్డీ కూడా లభిస్తుంది. మీరు ఆదా చేసే చిన్న చిన్న మొత్తాలు కాలక్రమేణ పెద్ద పెద్ద మొత్తాలుగా రూపొందుతాయి. దీనితోపాటే మీ యొక్క ఆదా చేసే అలవాటు ఆపూర్వమైన భవిష్యత్తుకు సోపానమవుతుంది. ఆదా చేయడం ప్రారంభించండి! దేశమంతటా 3000కు పైగా స్టేట్ బ్యాంక్ ఆఫీసులు గలవు. వీటిలో మీకు అనువుగా తుండే ఏ ఆఫీసులోనైనా సరే ఒక ఖాతా తెరచి వెంకు రూ. 5, రూ. 10, రూ. 20...చొప్పున రూ. 1000 వరకూ 12, 24, 36, 48 లేక 60 నెలల పరిమితులుగల ఈ పథకంలో డబ్బు కూడ పెట్టండి. మీకు లభించబోయే పట్టి వివరాలు ఈ క్రింది పట్టికను చూడండి. నేడే మీకు దగ్గరలోగల స్టేట్ బ్యాంక్ ఆఫీసును సందర్శించండి. ఆదా చేయడంతోపాటు అధిక మొత్తాలను ఆర్జించండి!

రికరింగ్ డిపాజిట్—గడువు పూర్తయిన తర్వాత లభించే మొత్తాలు

నెలవారీ కాయిదా రూ.	12 నెలలు రూ.	24 నెలలు రూ.	36 నెలలు రూ.	48 నెలలు రూ.	60 నెలలు రూ.
5	63	130	207	289	378
10	125	261	414	577	757
15	188	391	620	866	1,135
20	250	521	827	1,155	1,513
25	313	652	1,034	1,444	1,891
30	376	782	1,241	1,732	2,270
35	438	912	1,447	2,021	2,648
40	501	1,043	1,654	2,310	3,026
45	564	1,173	1,861	2,599	3,404
50	626	1,304	2,068	2,887	3,783
60	751	1,564	2,481	3,465	4,539
70	877	1,825	2,895	4,042	5,296
80	1,002	2,086	3,308	4,620	6,052
90	1,127	2,346	3,722	5,197	6,809
100	1,252	2,607	4,135	5,775	7,565

స్టేట్ బ్యాంక్

AIYARS-S.463 TLREV.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు. ప్రాజెక్టు విభాగము
శ్రీశైలం ప్రాజెక్టు. సివిలు వర్కులు

టెండరు నోటీసు నెం 4SE/74-75

1. ఈ దిగువ పరిహారించిన పనికొరకు సీలువేసిన కవరు L.S. పొర మీద శ్రీశైలం ప్రాజెక్టు సివిలు వర్కులు. మూసింపబడింగు ఇంజనీరు వారికి శ్రీశైలం ప్రాజెక్టు కాంపులో వారి కార్యాలయమునందు ది 5.10.74 పాయంత్రము 3.00 గంటల వరకు తీసుకొనబడును. ఆ తరువాత వచ్చు టెండర్లు పాయంత్రము 3.30 గంటలకు మూసింపబడింగు ఇంజనీరువారికి వారి కార్యాలయమునందు చెందవలయును.

వ. నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ఫారము అరేడు	కంట్రాక్టు కాల పరిమితి
1.	శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుపద్ద పనిచేస్తున్నవారికు "పరిహారం" కర్మాణము.	రూ. 1,00,000/-	రూ. 100/-	27 నెలలు

2. టెండరు ఫారముల ఖరీదు ఒక పర్యాయము, చెల్లించిన పైదన పట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు మూసరింపబడింగు ఇంజనీరు. శ్రీశైలం ప్రాజెక్టు సివిలు వర్కులు వారి పేర శ్రీశైలం కేంద్రములో, కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ అను రిజిస్టరుమీద వ్రాసుకొనవలెను. టెండరు ఫారములు అరేడు శ్రీశైలం ప్రాజెక్టులోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మీద "Pay and Acccounts officer" శ్రీశైలం ప్రాజెక్టు వారి ఖాతాకు డ్రాఫ్టుగా చెల్లించవలెను. డ్రాఫ్టు రసీదుతో పంపవలయును.

4. టెండరు ఫారములకు దరఖాస్తులు తేది 12-9-1974 లోగా పంపుకొనవలయును.

5. టెండరు ఫారములు అమ్మేయు కాలములో 16-9-74 నుండి 1-10-74 వరకు ఇవ్వబడును. కొరియర్లు పోస్టులో కూడ పంపబడును. పోస్టులో పంపగోరినవారు మూడు రూపాయలు తపాలా బిళ్ళలు పోస్టేజి అడ్వాన్సు నిమిత్తము పంపవలయును.

6. పై నుదహరించిన పనికొరకు మొదటి తరగతి అనగా 1 St క్లాసు కంట్రాక్టరుగా రిజిస్టరు అయినవారు మాత్రమే రిజిస్ట్రేషను ఆర్డరు జతపరచి దరఖాస్తులు పెట్టుకొనవలయును.

కనీ: 1. శ్రీశైలం ప్రాజెక్టు, చీఫ్ ఇంజనీరు వారివద్ద రూ. 50,000/- వెంకడ ధరావత్తు కలిగియుండి పనిచేయుచుండు పూర్తిచేసిన కంట్రాక్టరు పై దరావత్తు క్రింద రూ. 75,000/- చెల్లించుటకు అనుమతి ఇవ్వబడియున్నది.

2. పని విద్యున కంట్రాక్టరు చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్టు) వారివద్ద నికరపడి దరావత్తు లెవెనెలల రూ. 2,46,750/- లకు బ్యాంకు గ్యారంటీ కాందు ఇవ్వవలయును.

3. పనివద్దన కంట్రాక్టరు చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్టు) వారివద్ద నికరపడి దరావత్తు లెవెనెలల రూ. 2,74,330/- లకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వవలయును.

కె. వీరాస్వామి.
సూపరింటెండింగు ఇంజనీరు,
శ్రీశైలం ప్రాజెక్టు. సివిలు వర్కులు.

శ్రీశైలం డామ్ కర్నూలు
తేది 27-7-1974

ఆంధ్ర యూనివర్శిటీ బి. ఇ. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 5— 1974 జులైలో జరిగిన బి. ఇ. II (ఇంటిగ్రేటెడ్) పరీక్షలకు ఇంజనీరింగు పరీక్షలో దిగువ పేర్కొనబడిన నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారు ప్రకటిస్తున్నారు.

డిస్టింక్షన్‌తో పాసైనవారు: 445 549

పాసైనవారు: 497 501 03 04 05 07 08 09 16 23 24 28 30 32 34 37 39 41 43 45 51.

సెకండ్ కాస్: 498 93 527 36 48

పూర్వపరీక్ష: 500 02 06 38 40 42 44 47

థీరీ

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్: 517 22 26 33 50 52

పిస్టన్ మెకానిజం, కంప్యూటేషన్లు: 512 14 15 17 22 26 50.

ఎలక్ట్రికల్ ఎనర్జీ సేవన: 517 22 26 50

అనలిటిక్ జియాలజీ II: 517 22 26 33

ఎలక్ట్రికల్ మెషినరీ II: 512 33 50 52.

ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ II: 517 22 26 33 50 52.

ఇరిగేషన్, యూటిలైజేషన్: 517 22 26.

ఎలక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ మెటీరియల్స్ II: 512 14 17 22 26 33 50.

ప్రాక్టికల్స్

ఎలక్ట్రికల్ మెషినరీ: 517 22 26 33 50 52.

ప్రాజెక్టు, వైవా-వోస్: 517 22 26 33 50 52

ఈ దిగువ పేర్కొనబడిన అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు: 493 04 510 13 53-2.

క్రిందటి మే జూన్ మాసాలలో జరిగిన మరికొన్ని పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల పేర్లు ఇవి:

I ఎం. బి. బి. ఎస్. - పార్ట్ I

పార్ట్ పరీక్ష: లేదు

ఇంగ్లీషు: 1666 67 68 69

పేపర్స్ 1660 70

కెమిస్ట్రీ: లేదు

ఫిజికల్ కెమిస్ట్రీ: 1663 మాత్రమే

బయోలజీ పేపర్స్: 1664 మాత్రమే

1664-ఎ ఈ నెంబరుగల అభ్యర్థి పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

ఆప్షనల్ మాలజీలో డిప్లమా పరీక్ష

పార్ట్-1 లేదు

పార్ట్-II: 176 78 79 218 19 20 21

ఎం. ఎస్‌సి. (టెక్) మెటీయరాలజీ, ఓషనోగ్రఫీ

పార్టు II

రెండవ సంవత్సరం

ఉత్తీర్ణులు: 1001 మాత్రమే

పార్ట్ III-ఫైనల్

(పార్ట్స్ I, II, III)

డిస్టింక్షన్‌తో పాస్ కాస్: 1010 మాత్రమే

పాస్ క్లాస్: 1002 04 03 07 08 11 12.

సెకండ్ కాస్: 1009 మాత్రమే.

ఈ దిగువ పేర్కొనబడిన అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

ఎం. ఎస్. ఆప్షనల్ మాలజీ

పార్ట్ I-131 మాత్రమే

పార్ట్ III-1 10 35 3

ఎం. ఎస్. ఓటోరినోలారిన్‌గాలజీ

పార్ట్ II-లేదు.

కాశ్మీర్ చర్చల పర్యవసానం

అసెంబ్లీకి వివేదిస్తామని ఖాసిం హామీ

శ్రీనగర్, ఆగస్టు 5— పాకిస్థాన్ ప్రధాన కార్యాలయమైన రావల్పిండి నుండి వచ్చిన ప్రతినిధి బృందం జరుగుతున్న చర్చలు ఫలితాన్ని ఆమోదించి నిర్ణయం తీసుకోవడానికి అసెంబ్లీముందు పెడతానని షేక్ అబ్దుల్లా తెలియచేస్తారని ఖాసిం హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి పదవికి మీర్ ఖాసిం మొన్న పాయంత్రం ఇక్కడ పార్టీ లెజిస్లేచర్ సమావేశంలో ఆరగంటసేపు ప్రసంగం చేసినప్పుడు ఈ విషయాన్ని వెల్లడించారు.

రాష్ట్ర పరిపాలనకు కాంగ్రెసు అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న శ్రీ షంషుద్దీన్ అలీ అహ్మద్‌కు మద్దతు చెప్పవలసిందిగా ఈ సమావేశం ఏర్పాటైంది.

రహస్యంగా జరిగిన ఈ సమావేశంలో శ్రీ ఖాసిం మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితి పరిష్కారం ఎప్పటికి నిర్ణయమైనప్పటికీ దాన్ని పార్టీ ముందు కూడా పెట్టి, ఆమోదాన్ని పొందగలనని భరోసా నిచ్చారు.

కేంద్ర నాయకత్వంతో షేక్. అయన ప్రతినిధి బృందం జరుపుతున్న చర్చలు దేశంలో సంతృప్తికరమైన అన్ని అంశాలను సమీక్షించి వాటిని పరిష్కరించవలసిన పద్ధతి ఏర్పడవలసిన అయన పేర్కొన్నారు.

దేశంలో మరి, అభివృద్ధి నిరోధక శక్తుల సమీకరణ జరుగుతున్న దృష్ట్యా పెట్రోలియం శక్తుల సమస్యతో ముఖ్యమైనదిగా అయన పేర్కొన్నారు.

లక్ష్యసాధనకు దీక్షతో కృషి

యువకులకు కేంద్ర మంత్రి శ్రీ ధార్ దాద్భోధ

హైదరాబాద్, ఆగస్టు 5— తమ అవ్యక్త పేమితో స్పష్టంగా అవగాహన చేసుకుని, ఆ లక్ష్యసాధనకు దీక్షతో కృషిచేయాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. పి. ధార్ విన్న యువకులకు సలహా ఇచ్చారు. దేశంలో ఏమి జరుగుతున్నదో యువకులు తెలుసుకుని వుండాలన్నారు.

ఇక్కడి యూత్ కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. యువకులు స్వాతంత్ర్యానికి తేలికగా లభించిపోతారని, ప్రజాస్వామ్యం అనే పేర్పు దానిలో కొట్టుకుపోతారని ఆయన అన్నారు.

బీహార్‌లోనూ, ఇతరచోట్ల ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన విషయం ప్రస్తావించి, రాష్ట్రపతి పరిపాలనను విధించి వచ్చేయాలని కోరుతున్నారు. అభివృద్ధి నిరోధకులు, అభివృద్ధి నిరోధకులు ఒకటయ్యారని ఆయన చెప్పారు. వారి పని మనుష్యుల మంచి ప్రజాస్వామ్యాలని చాటి మార్కులేదాన్ని, ఒకటిదాన్ని ఎన్నుకోవాలని యువకులు ఈ దుష్ట శక్తులను అర్థం చేసుకోవాలని ఆయన చెప్పారు. "అభివృద్ధి నిరోధకులకు, అభివృద్ధి నిరోధకులకు మధ్య జరుగుతున్న పోరాటంలో అభివృద్ధి నిరోధకులు విజయం పొందడం భాయమే" అయన పేర్కొన్నారు.

దేశం నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో వున్నదని, ఇందుకు దారి తీసినదేమి, అర్థిక పోట్లు జరగాలని శ్రీ ధార్ తెలియజేశారు. కేంద్రం యిటీవల తీసుకున్న చర్యలు ప్రత్యేక వ్యతిరేక చర్యలను వివరించారు.

కరువుపరిస్థితిపై ఇటీవల జరిగిన అఖిలపక్ష సమావేశం త్రప్తినిచ్చింది. కార్మిక వర్గాన్ని మాత్రమే త్యాగం చేయమని కోరలేదని. అదేవిధంగా ధనాన్ని అందరికీ సమానంగా పంచిపెట్టాలని ప్రభుత్వం కోరుకున్నదని. అందరికీ జరిగిన నష్టాలు కూడా విడివిడిగా పెట్టకూడదని అయన చెప్పారు.

ఆసియా దేశాలవారు, పారిశ్రామికవేత్తలు కంటె అర్థిక సుస్థిరం కార్మికవర్గానికి, పారిశ్రామికవేత్తలకు ఎక్కువ అవసరమని శ్రీ ధార్ పేర్కొన్నారు.

ఈ విషయాలను అర్థంచేసుకుని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వివరించాలని శ్రీ ధార్ యువకులను కోరారు. కొన్ని కార్యాలకు తీవ్రతవద్దని అయన యువకులకు సూచించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులకు 80 కోట్లు కేటాయింపు

ఇప్పుడు దేశం ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఆటంకం కలగకుండా చూడవలసిన అవసరం ఉన్నదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. పి. ధార్ విన్న వాయంత్ర ఇక్కడ చెప్పారు.

ఇందువల్ల 14 కోట్ల హెక్టార్ల భూమి అదనంగా సాగులోకి వస్తుందన్నారు.

నాగార్జునసాగర్ సహా ఈ ప్రాజెక్టులకు 80 కోట్ల రూపాయలు కేటాయించినట్లు అయన తెలియజేశారు.

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 7

విజయవాడ

ఉ॥ 7.15 ఎ. సత్యనారాయణ: భోజ. 7.30 వార్తాపత్రికలు. మ॥ 12.05 పద్మశ్రీ ఎల్. శ్రీరామచంద్రమూర్తి 1.20 చిత్రగీతం సాయం 1.30 హిందూస్థానీ 2.10 కల్పలత సా॥ 6.40 మధురవాణి. 7.15 వార్తాపత్రికలలో ఎత్తుకున్నవి: డా॥ పి. సి. రాయ్ హోమియోపతి వం షణ. 7.45 వారాంతపు 8.00 యువవాణి 8.35 వారి మెంటలిస్టు. 9.15 అంగంలో షే

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7.45 ఎ. త్రిపురమంజరి. 8.20 పేక్ హంప్సిన్ పాహిద్: కాన్సెర్ట్. మ॥ 11.45 కర్నాటకసంగీతం వాగ్గేయకారుల వర్ణనలు కీ అప్పారావు. 1.10 చిత్రసీమ. సా॥ 7.15 అల్పాహార భాషణ ఎదార్థాలు: నిర్వహణ—డాక్టరు ఇ. వి. సుబ్బారావు. 8.30 మీకుతోచిన పాటలు. 9.15 రసరంగ—సంగీత సంచికా కార్యక్రమం. 9.45 పద్య పోటీలు—రాగాలు: వీణ.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.05 కల్పనా కరోక్కర్: వీణాకచేరి. 7.30 పిల్లలకు. 7.50 విశ్వవిద్యాలయం విద్యార్థులు. 8.10 మ పరయు. బి ఇష. 8.25 చిత్రసీమ మ॥ 2.50 ఆలీ అక్బర్ ఖాన్: సరోద్. సా॥ 5.50 రేణుకా కలే. 5.45 పిల్లలకు. 7.20 చిత్రసీమ. 9.00 కర్నాటకసంగీతం

మద్రాస్ — ఎ

ఉ॥ 6.35 చెంబై వైద్యనాథభాగవతార్. 7.25 జి. వి. రమణ: తిరుప్పావై కీర్తనలు. 8.00 అ. వేదవల్లి మ॥ 12.02 ఎస్. వరలక్ష్మి: సంగీతం. 12.60 నెదునూరి కృష్ణమూర్తి. కమలా కిలాం వాయిస్. 1.50 కె. వి. వెంకటేశ్వరరావు. సా॥ 5.10 పిలా రామస్వామి: వీణ. 9.45 పిల్లలకు.

మద్రాస్ — బి

ఉ॥ 7.45 అ. ఎ. పద్మనాభం వెంకటేశ్వరరావు. సా॥ 4.15 అలంపమిక్ 6.00 పాశ్చాత్య సంగీతం 6.30 బాలికి 9.15 స్వాతంత్ర్యపోరాటం. 9.30 హిందూస్థానీ బి. దేశీ. 10.00 పాశ్చాత్య సంగీతం.

విపణివీధి

విజయవాడ, ఆగస్టు 5—

మిరపకాయలు క్వింటాల్	170.00
ధనియాలు	182.00
పసుపు	177.00
శనగలు	230.00
కందులు	222.00
కొబ్బరినూనె డబ్బా	195.00
వేరుశనగ నూనె	390.00
మద్రాసులో	712.00
వేరుశనగ పప్పు	373.33
నువ్వులనూనె (ఎడికిలో లు)	92.00

కొబ్బరి కాయలు

పట్టుకాయలు వెయ్యి	900.00
పిందుకాయలు	820.00
కొత్తకాయలు	700.00

వెండి

కిలో	1 100.00
పది గ్రాములు	11.10
బొంబాయిలో రేటు	1 162.00
కలకత్తాలో రేటు	1 120.00
మద్రాసులో కిలో	1 180.00
" పది గ్రాములు	11.90

బంగారం

మూసా తులం	575.00
వావరిపి	420.00
బొంబాయిలో హుండీస్	510.00
" ఆయిలో	510.00

" పాతరిపి	425.00
మద్రాసులో పాతరిపి	420.00

బెల్లం

ఒకటవరకం	135.00
మూడవరకం	120.00

కుంకుళ్ళు

ఒకటవరకం	230.00
రెండవరకం	210.00

చింతపండు

ఒకటవరకం	510.00
మూడవరకం	310.00

చక్కెర

మద్రాసులో	415.00

పప్పులు

కందిపప్పు	310.00
శనగపప్పు	295.00
పెసరపప్పు	238.00
పాయిమి పప్పు	242.00
మినప (80 కిలోలు)	205.00
రవ్వ "	280.00

మిర్చి

దేశవాళి	620.00
మార్కెటు పేట	650.00

యు. పి. లో ఒకరి మృతి

లక్నో, ఆగస్టు 5— ఉత్తర ప్రదేశ్‌లో వరదలవల్ల ఇప్పటికి ఒకరు చనిపోయారు. ఇటీవల 66 ఎకరాలకు పిటికోత పడింది.

అఖిల భారత వాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతిని గెలుచుకుంటారు

నవోదయమునకు 72 మీ రంగులనమూనా

23	22	27
28	24	20
21	26	25

మొదటి బహుమతి: ఒక రాయల్ మోటర్ సైకిల్ లేదా పెరిగిన పెట్టుబడి బహుమతి: ఒక పేపురికారు లేక ఆటోమేటిక్ కెమెరా 1వ బహుమతి: (100) బోయా ఆవాన్ మోటర్ 3 బ్యాండ్ ఆర్ వర్కు ట్రాన్సిస్టరు ధర: రు. 275/-లో నగం ధర. ప్రతి కుటుంబమునకు జీవితకాలపు ఆదాయతి

ప్రమోటర్ల తీర్మానం తాయమైనది.

24 (ఇరవైనాలుగు) మంది 49 (ఇరవైతొమ్మిది) వరకుగల అంకెలను విజయులు. అంగం. అయిమూలగా, ఎటుకూడినా మొత్తం 75 (డెబ్బదిఐదు) వచ్చునట్లు ఒకటంకెను ఒకసారి ఉపయోగించి పై బాక్సులను పూరించాలి. ఎంట్రీలకు వాడాల్సిన కాగితము ఉపయోగించాలి. బహుమతి గెలుపొందినవారు బహుమతికి పంపబడిన చివర పోస్టేజి. బ్యాకింగ్ ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. ఫలితములకొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ 30-8-74 ఫలితం తేదీ 31-8-74

Director-WELFARE AGENCIES(AJV-75) P.O. Box No. 1358 Delhi-6

ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

హైదరాబాద్ — 500004

టెండరు నోటీసు

హైదరాబాద్, విజయవాడ మరియు విశాఖపట్టణం రైల్వే స్టేషన్లు/సాధి యార్డులందు పని చేస్తున్న "ఇండస్ట్రియల్ ఎస్టేట్" నెలకొల్పబడిన కార్పొరేషన్ యొక్క రా మెటీరియల్ షెడ్ పేంగ్ నెంబర్లకు మరియు మౌలా అలీ, హైదరాబాద్, ఒంగోలు మరియు రేణిగుంట లేక తిరుపతిలో కొత్తగా నిర్మించబడ్డ రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్లకు కోక్, కోల్, పిగ్ ఐరన్, మాంగనీస్, డిమ్, ఫ్లాట్ బార్స్, స్ట్రక్చరల్స్ మరియు రౌండ్ షీట్ స్క్వేర్స్ వగైరా రకాలైన ఐరన్ మరియు స్టీల్ మెటీరియల్స్ పెద్ద మొత్తములలో సరఫరా చేయడానికుగాను ట్రాన్సు పోర్టు అందిస్తున్న కంట్రాక్టర్లు, సీట్ మెటీరియల్ వగైరా కలుపుకుని వీలువేసిన కొటేషన్లు కోరబడుతున్నవి.

ఈ మెటీరియల్స్‌లో ఎక్కువ భాగము పెద్ద మొత్తములలో హైదరాబాద్ మరియు విజయవాడలందు రవాణా చేయవలసి వుంటుంది. రవాణాచేయవలసిన మెటీరియల్స్ యొక్క సుమారు మీ తూకముల వివరములతోపాటు టెండరు వివరణలు పారములు వగైరా టెండర్ డాక్యుమెంట్లలో లభించును. టెండరు డాక్యుమెంట్లకొరకు రు. 10/- (పది రూపాయలు మాత్రము) చెల్లించి, ప్రాతమూలక అప్పగించిన పై కార్పొరేషన్ యొక్క హెడ్ ఆఫీసునందు లేదా స్టోర్స్ ఆఫీసర్ ఆర్. యం యస్ పి ఇండస్ట్రియల్ ఎస్టేట్, పద్మనగర్, విజయవాడ, కడప, విశాఖపట్టణం, వరంగల్ మరియు నెల్లూరు నుంచి 19-8-1974 వరకు కార్యాలయము పనిచేయు ఎలాగైనా వారి పూర్తి వివరములు, టెండరు ఫీజు వారిని యివ్వబడును. టెండరు ఫీజు వారిని యివ్వబడును.

ప్రతి రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్‌కు ప్రత్యేక టెండరు డాక్యుమెంట్ తయారు చేయబడి, ఒకటికంటె ఎక్కువ రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్లకు టెండరు పెట్టదలచుకొన్న టెండరుదారు అన్నింటికీ డాక్యుమెంట్లు పొందాలి.

టెండరు హెడ్ ఆఫీసునకు 21-8-1974 తేది మధ్యాహ్నం గం 3-00 లోగా చేరునట్లు పంపాలి. టెండర్లు 21-8-1974 తేదీ సాయంత్రం గం 4.00 లకు తెరువ సంతకముదారునిచే లేదా వారిచే అధికారము పొందిన ఏ అధికారిచేనైనా అన్నట్లే హాజరు అయిన టెండరుదార్లు లేదా వారి అధికారియుత ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

సి. శ్రీనివాసశాస్త్రి,
మేనేజింగ్ డైరెక్టరు,
ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్
డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్,
5-10-174 పత్తిపైదాపి రోడ్, హైదరాబాద్-500004

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao.